కోట్‌పల్లి మండల పరిధిలోని మద్గుల్ తండడాకు రూ 1.50 కోట్లతో నిర్మించినున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శంకు స్థాపన చేశారు.
- బంట్వారం, ఏప్రిల్ 12

మనువాద భావజాలానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ జిల్లా నాయకులు

వికారాబాద్, ఏప్రిల్ 12 : జార్జిరెడ్డి స్ఫూర్తితో విద్యారంగంలో మనువాద భావజాలానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దామని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి రాజేశ్ తెలిపారు. శనివారం వికారాబాద్‌లోని అతిథి గృహంలో పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జార్జిరెడ్డి వర్ధంతిని విజయవంతం చేయాలని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు జార్జిరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఈ నెల 14 వరకు విద్యలో మనువాద భావజాలాన్ని వ్యతిరేకిస్తూ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, సభ్యులు సురేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

మల్లెమోనిగూడ అంగన్‌వాడీ కేంద్రంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ నిర్మల

పరిగి, ఏప్రిల్ 12 : గర్భిణులు తప్పని సరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల సూచించారు. శనివారం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని మల్లెమోనిగూడ, మిట్టకోడూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగిన పోషణ్ పక్షోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ అక్షరాస్యత సులభతరం

బొంపల్లి పాఠశాలలో డిజిటల్ విద్యను పరిశీలిస్తున్న ఎంఈవో వెంకట్

దోమ, ఏప్రిల్ 12 : విద్యలో డిజిటల్ అక్షరాస్యత సులభతరమైన విధానమని దోమ ఎంఈవో వెంకట్ అన్నారు. దోమ మండల పరిదిలోని బొంపల్లి ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలను శనివారం ఆయన సందర్శించి విద్యలో అక్షరాస్యత, కృత్రిమ మేధస్సు పాఠ్యాంశాల ప్రవేశం తదితర అంశాలపై ఆయన విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం షఫీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెవనాలు కనుమరుగు

- గ్రామాల్లో పూర్తిగా మాయం
- నాడు ఆహ్లాదాన్ని పంచిన ప్రకృతి వనాలు
- రూ.లక్షల ప్రజాధనం వృథా.. పట్టించుకోని అధికారులు
- నిర్వహణకు నిధులు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం

నిప్పంటుకొని కాలిపోయిన మైలార్‌దేవరంపల్లి పల్లె ప్రకృతి వనం

వికారాబాద్, ఏప్రిల్ 12 : బీఆర్ఎస్ హయాంలో పల్లె ప్రకృతి వనాలు ఎంతో ఆహ్లాదాన్ని పంచాయి. రక రకాల పండ్లు, పూలు, నీడనిచ్చే చెట్లతో కళకళలాడుతూ కనిపించాయి. పల్లె ప్రజలు కూడా పట్టణాల్లో మాదిరి పార్కుల్లో ఉదయం, సాయంత్రం సంతోషంగా గడిపారు. నిర్వహణకు కేసీఆర్ సర్కార్ నిధులు సకాలంలో ఇవ్వడంతో పంచాయతీ సిబ్బంది సైతం వాటిని కంటికి రెప్పలా కాపాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ప్రకృతి వనాలు ఎండిపోయి కళాహీనంగా ఆనవాళ్లు లేకుండా కనిపిస్తున్నాయి. అధికారులు వనాల నిర్వహణను ఏమాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రతి గ్రామం పచ్చదనంతో కళకళలాడాలనే ముందు చూపుతో కేసీఆర్ ప్రభుత్వం గ్రామానికో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసింది. ఇందుకు అవసరైమన మొక్కలు, నీరు, పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా నిధులను కేటాయింది. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గ్రామాలు పచ్చదనంతో కళకళలాడాయి.

నిధులు కేటాయించకపోవడంతో..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లె ప్రకృతి వనాల్లో మొక్కల పెంపకం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. చిన్న ఉద్యోగి నుంచి ఉన్నతాధికారులు, మంత్రులు సైతు మొక్కలు నాటి నీరు పోశారు. వేల సంఖ్యలో మొక్కలు నాటారు. వనానికి ఫెన్సింగ్ వేయించి, బోర్డు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పల్లె వనాలకు సరైన విధంగా నిధులు కేటాయించక పోవడంతో అవి ఎండుముఖం పడుతున్నాయి. గ్రామాల్లో పచ్చదనం కానరాక వెలవెలబోతున్నాయి. వికారాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు నీరు లేక ఎండుముఖం పట్టాయి. రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన మొక్కలకు అధికారులు నీరందించి కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నది. ఇందుకు సైతం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామానికి వచ్చిన నిధుల్లో 10 శాతం గ్రీన్ బడ్జెట్ కింద కేటాయించాలని పేర్కొంటున్నారు.

కాలిపోయిన పల్లెప్రకృతి వనం

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మైలార్‌దేవరంపల్లిలో పల్లె ప్రకృతి వనంలో 500 వరకు మొక్కలు పెంచారు. ఆ మొక్కలకు నీరు పోసేందుకు గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, ట్యాంకర్‌ను సైతం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మొక్కలు ఏపుగా పెరిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో వనాల పెంపకంపై సంబంధిత అధికారులతో పాటు ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. మొక్కల సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గుర్తు తెలియని వ్యక్తులు మూడు నెలల క్రితం పల్లె ప్రకృతి వనానికి నిప్పు అంటించడంతో ఆ మొక్కలు పూర్తిగా కాలిపోయాయి. ఈ విషయమై సంబంధిత అధికారులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాలిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాల్సి ఉన్నా.. ఇప్పటి వరకు అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదని స్థానికులు మండిపడుతున్నారు. పల్లె ప్రకృతి వనంలో ఉన్న బోరు మరమ్మతులకు చేరుకోవడంతో నీరు లేక నిరుపయోగంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తే బోరు మరమ్మతులు జరిగేవని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

పాఠశాల కిటికీలు విరగ్గొట్టిన దుండగులు

పరిగి, ఏప్రిల్ 12 : మండల పరిధిలోని రాపోల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక గది కిటికీ తలుపులను గుర్తు తెలియని వ్యక్తులు విరగ్గొట్టారు. గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి ఓ గది కిటికీ తలుపులు విరగ్గొట్టడంతోపాటు కంప్యూటర్‌కు ఉపయోగించే బ్యాటరీ సామాగ్రి ధ్వంసమైందని గ్రామస్తులు తెలిపారు. సాయంత్రం సమయంలో పాఠశాల ఆవరణ తాగుబోతుల అడ్డాగా మారుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. గతంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో చోరీ జరిగింది. ఇపుడు పాఠశాల కిటికీ తలుపులు విరగ్గొట్టడం ఆకతాయిల పని అని పలువురు అభిప్రాయపడుతున్నారు. పోలీసులు ప్రత్యేకంగా నిఘా ఉంచి ఆకతాయిల ఆట కట్టించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

PUBLIC NOTICE

I, Jana Rama Rao, S/o. Subba Rao, R/o. H.No: 8-2-293/82/A/21a, Road No.2, Jubilee Hills, Hyderabad., hereby states that I had entered into an agreement of sale with Smt. Madisetty Madhuri, D/o. Madisetty Suryaprakash, W/o. Peraka Veerabhadra Rao regarding the property "Aananda Meadows" Venture., of document no. 17520/2019 of bearing plot nos. 24, 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 35, 36, 37, 38, 49, 50, 51, 52, 53, 54, 55, 56, 57, 58 & 59 (L.P.No. 466/2017HRO/H10) admeasuring 147 Square Yards., each plot respectively, total admeasuring 3822 sq.yds or 3195.57 Square Meters, out of which 1500 Square yards in Sy.No. 104/A, 104/AA, 105/A, 105/AA, in Block-D situated at Chinchode Village, Farooq Nagar Mandal, Ranga Reddy District. the public hereby informed that the aforesaid property is under litigation before the hon'ble xvi additional district and sessions judge at Shadnagar vide OS.NO 124 of 2025. the public is hereby informed that not to make any transaction with regard to this property

SCHEDULE OF PROPERTY

All that the Plot Nos. 24, 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 35, 36, 37, 38, 49, 50, 51, 52, 53, 54, 55, 56, 57, 58 & 59 (L.P.No. 466/2017HRO/H10) admeasuring 147 Square yards., each plot respectively, total admeasuring 3822 sq.yds or 3195.57 Square meters., in Sy. No. 104/A, 104/AA, 105/A, 105/AA, in Block-D situated at Chinchode Village, Farooq Nagar Mandal, Ranga Reddy District, Telangana State and bounded by: Plot Nos. 24 to 38. North: Plot Nos. 23 & 39 of Block-D, South: Others Land, East: Plot Nos.14 to 23 of Block-D & 33' Wide Road, West : 33' Wide Road. Plot Nos.49 to 59 North: Plot Nos.48 & 60 of Block-D, South: Others Land, East: 33' Wide Road, West: 33' Wide Road & Plot No.60 of Block-D.
Date: 13.04.2025
Place: Ranga Reddy District
Sd/- **M/S. B. SWATHY,**
Advocate
Office at: H.No.30-212/4/1, Dwarakamai Colony, Oldsafilguda, Medchal-Malkajgiri-56.

బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం

పరిగి బస్టాండ్‌లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ అరవిందరావు

పరిగి, ఏప్రిల్ 12 : సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పరిగిలోని బస్టాండ్‌లో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని పరిగి మాజీ ఎంపీపీ కరణం అరవిందరావు ప్రారంభించారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఉచితంగా నిరంతరం చల్లటి శుద్ధి చేసిన నీటిని అందిస్తామన్నారు. కార్యక్రమంలో కంట్రోలర్ భీమ్లానాయక్, సత్యసాయి సేవా సమితి పరిగి కన్వీనర్ అనంతరావు, యూత్ కో-ఆర్డినేటర్ వేణుగోపాల్, మహిళా సేవాదళ్ విజయలక్ష్మి, మాధవి, స్వప్న, సుమలత, విజయ సాయి, ప్రవీణ్, మానస్, ఫణితేజ, ప్రేమ్‌సాయి, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో శనివారం సీసీ రోడ్డు పనులను పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ ప్రారంభించారు.
- బొంరాస్‌పేట్, ఏప్రిల్ 12

డీఎస్సీ 2008 టీచర్లకు వేతనాలు జమచేయాలి

దోమ, ఏప్రిల్ 12 : డీఎస్సీ 2008 టీచర్లకు వెంటనే వేతనాలు జమ చేయాలని తపస్ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు రామంజనేయులు శనివారం ఒక ప్రకటనలో కోరారు. డీఎస్సీ 2008 టీచర్లు 17 ఫిబ్రవరి 2025 రోజున 5 మంది కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా నియామకమై రెండు నెలలు గడుస్తు న్నా వేతనాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు అందక వారి కుటుంబ జీవనం దుర్భరంగా గడుపుతున్నారని తెలిపారు. విద్యాశాఖ, ఖజానా శాఖ అధికారు లు స్పందించి వెంటనే వారి వేతనాలు జ మ చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు.

జై ఆంజనేయం

- ఘనంగా హనుమాన్ జయంతి
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- భక్తులకు అన్నదానం ఏర్పాటు

వికారాబాద్ : బండ బావి హనుమాన్ ఆలయంలో స్వామివారి పల్లకీ సేవలో పాల్గొన్న బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్‌పటేల్

తాండూరు: హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పరిగి: హనుమాన్ ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

తాండూరు: పల్లకీ సేవలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

వికారాబాద్, ఏప్రిల్ 12 : హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం వికారాబాద్‌లోని హనుమాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. వికారాబాద్ బండబావి హనుమాన్ ఆలయంలో స్వామివారి పల్లకీ సేవను నిర్వహించారు. కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మంజుల, మాజీ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్‌పటేల్ పాల్గొన్నారు.

పరిగిలో..

పరిగి : హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని దాసాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం సమయంలో శోభాయాత్ర నిర్వహించారు. వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎ.సురేందర్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సోమగారి రమేశ్, పలువురు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కొండాయపల్లిలో..

దోమ : మండల పరిధిలోని కొండాయపల్లిలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేవారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి, మాజీ వైఎస్ ఎంపీపీ మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ పరిగి మండల అధ్యక్షుడు ఆంజనేయులు, శశిధర్‌రెడ్డి, బాలుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శోభాయమానంగా శోభాయాత్ర

తాండూరు : హనుమాన్ జయంతిని నియోజకవర్గంలో వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని స్టేషన్ హన్‌మాన్, రసూల్‌పూర్ హనుమాన్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, సుందరఖాండ పారాయణం చేశారు. భజరంగ్‌దల్, హనుమాన్ మాలాధరణ సమితి ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలో సాయంత్రం నిర్వహించిన హనుమాన్ శోభయాత్ర శోభాయమానంగా జరిగింది. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డి, పట్టణ ప్రముఖులు, యువకులు, హనుమాన్ భక్తులు హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఎలాంటి అవంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బారీ బందోబస్తును నిర్వహించారు.

కొడంగల్‌లో..

కొడంగల్ : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్, దుద్యాల మండలాల్లోని పలు ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణ శివారులోని సిద్దినాంపు ఆంజనేయస్వామి ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగింది. భక్తులు జై శ్రీరాం.. జై హనుమాన్ అంటూ చేసిన నినాదాలు పట్టణ వీధుల్లో హోరెత్తాయి.

కులకచర్లలో..

కులకచర్ల : మండల పరిధిలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కులకచర్లలోని మైలమ్మ చెరువు శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కామునిపల్లిలో ఉత్సవ కమిటీ నాయకుడు మరికంటి నర్సింహారెడ్డి ఆద్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. చౌడాపూర్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు.

బొంరాస్‌పేటలో..

బొంరాస్‌పేట : హనుమాన్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో జ్యోషి సత్యనారాయణ రావు అధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందన పంచామృత అభిషేకం నిర్వహించారు. బొంరాస్‌పేట్, దుద్యాల్ మండలాల పరిధిలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

రెపరెపలాడిన కాషాయ జెండాలు

బషీరాబాద్ : మండల పరిధిలో కాషాయ జెండాలు రెపరెపలాడాయి. హనుమాన్ జయంతి సందర్భంగా మండల పరిధిలో నిర్వహించిన వీరహనుమాన్ శోభాయాత్ర శోభాయమానంగా సాగింది. భక్తులకు అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, ఎస్సై శంకర్ పాల్గొని భక్తులకు, ప్రజలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

ధారూరులో..

ధారూరు : మండల కేంద్రంతో పాటు తరిగోపుల, నాగసముందర్, నాగారం తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

కులకచర్ల : ముజాహిద్‌పూర్‌లో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు

బొంరాస్‌పేట : బాపల్లిలో లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న నాయకులు

కులకచర్ల, ఏప్రిల్ 12 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్‌లో గ్రామానికి చెందిన లబ్ధిదారులకు శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు అందజేశారు. కార్యక్రమంలో ముజాహిద్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ చంద్రభూపాల్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుక్యానాయక్, నాయకులు బోయిని కృష్ణయ్య, లక్ష్మయ్య, బాలకృష్ణ, శర్ఫొద్దీన్, యాదయ్య, చంద్రయ్య, మోహిన్, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కులకచర్లలో....

కులకచర్లలో లబ్ధిదారులకు డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ రాచంద్రయ్య, రామయ్య, రాములు, వెంకటయ్య, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బాపల్లిలో..

బొంరాస్‌పేట : మండల పరిధిలోని బాపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను సంతోశ్‌నాయక్ అధ్వర్యంలో లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో మోత్యానాయక్, మహేందర్‌సింగ్, హన్మానాయక్, భీమ్లా, దాస్య, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client, **Sri. Shetty Srikanth , Sio Late Shetty Ravinder, R/o H. No. 5-96, Moinabad Village & Mandal, Ranga Reddy District,** His father namely S. Ravinder, S/o Late Narsimhulu, was the absolute owner and possessor of the property for an extent of **244 Square Yards in Sy. No. 285,** situated at **Chilkoor Revenue Village, Moinabad Mandal, Ranga Reddy District.** He purchased the property through a registered **Sale Deed No. 12137/2004**, dated: 03.12.2004, at Hyderabad. His father passed away on 09-11-2019, and my client was in the process of mutating the property in his mother's name. Meanwhile, on 03-04-2025, while my client was traveling from Mandal Revenue Office of Moinabad to his Home by a Bike, **he lost the original Document of the aforementioned plot, registered under Document No. 12137/2004 at Hyderabad.**
Therefore, the General Public is hereby requested that if anyone finds the said original document, kindly return them to the below-mentioned address within **7 days**.
Sd/- **C.MAHESH GOUD,**
Advocate. Plot No. 9, Sri Raja Rajeswari Complex, Opp: Chevella Bus stop, Main road Moinabad,R R Dist. Cell: 9908518008
Date: 13-04-2025. Place: Moinabad.

కల్తీ కల్లు తయారు చేస్తే చర్యలు తప్పవు

తనిఖీలలో పాల్గొన్న ఎక్సైజ్ సిబ్బంది

బొంరాస్‌పేట, ఏప్రిల్ 12 : కల్తీ కల్లు తయారు చేస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని ప్రొహిబిసన్, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ప్రొహిబిసన్, ఎక్సైజ్ శాఖ వికారాబాద్ జిల్లా అధికారి విజయ భాస్కర్‌గౌడ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని బురాన్‌పూర్‌లో శనివారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. తనిఖీల్లో ఎస్‌హెచ్‌వో కొడంగల్, తాండూరు, పరిగి, వికారాబాద్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

బూర్గులలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం

ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రగతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అలోక్ ఆగర్వాల్

షాద్‌నగర్‌రూరల్, ఏప్రిల్ 12 : ప్రగతి వెల్ఫే ర్ సొసైటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బూర్గులలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేం ద్రాన్ని శనివారం సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ అలోక్ ఆగర్వాల్ తన సతీమణి సం గీత అగర్వాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ శిబిరాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ట్రైనర్ తులసి, కోఆర్డినేటర్ శంకర్, మురళీకృష్ణ, జగదీష్, కార్తీక్, శ్రీకాంత్, లావణ్య, శృతి, శ్వేత, మహిళలు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is hereby informed to all the general public that **SRI. MODDU SKIKINDER REDDY** had entered into Agreement of Sale, Dated 07.09.2023 with my client **SRI.LEKKALA PURUSHOTTAM NAIDU** to purchase the agricultural lands in Sy. No.588/A admeasuring Ac.1-13.Gts., Sy.No.589/A admeasuring Ac.1-13.Gts., Sy.No.588/A admeasuring Ac.1-13.Gts., Sy.No.591/Ruu admeasuring Ac.1-32. Gts., Sy.No.592/E admeasuring Ac.0-08.Gts., Sy.No.593/P admeasuring Ac.0-18.Gts., Sy.No.594/AA admeasuring Ac.0-38.Gts., Sy.No.595/U admeasuring Ac.1-00.Gts., Sy.No.596/P admeasuring Ac.0-20.Gts., Sy.No.598/EE admeasuring Ac.0-19.Gts., Sy.No.599/A admeasuring Ac.2-06.Gts., Sy.No.600/AA admeasuring Ac.1-02.Gts., Sy.No.601/Part admeasuring Ac.0-28.Gts., Sy.No. 603/AA admeasuring Ac.9-20.Gts., Sy.No.604/AA1 admeasuring Ac.2-27.Gts., Sy.No.606/AA admeasuring Ac.7-15.Gts., Sy.No.608/E admeasuring Ac.3-00. Gts., Sy.No.609/AA admeasuring Ac.9-00.Gts., Sy.No.610/Part admeasuring Ac.2-00.Gts.,Sy.No.612/Part admeasuring Ac.3-21.Gts., total ad-measuring of Ac: 49-01gts, situated at Arutla village, and GP, ManchalMandal, Ranga Reddy District,Telangana State., **SRI. MODDU SIKINDER REDDY**had entered into Agreement of Sale, Dated 07.09.2023 with my client **SRI.LEKKALA PURUSHOTTAM NAIDU** to purchase the agricultural lands in Survey No: 608/A an extent of Ac: 4-00 gts, in Sy.No: 609/A an extent of Ac: 6-13, total admeasuring of Ac: 10-13 gts., **SRI. KUKUNOORU SREENIVAS REDDY** Rep. by GPA Holder **SRI. SHASHIDHAR REDDY KUKUNOORU** had entered into Agreement of Sale, Dated 06.12.2023 with my client **M/s.NOCKEL INDIA PVT LTD., REP. BY SRI. LEKKALA PURUSHOTTAM NAIDU** to purchase the agricultural lands in Survey No: 592/Para admeasuring Ac.0-35.Gts., Sy.No.593 admeasuring Ac.2-01.Gts., Sy.No.598/Part admeasuring Ac.1-05.Gts., together admeasuring Ac.4-01.Gts., situated at Arutla village, and GP, ManchalMandal, RangaReddy District., In pursuance of such transaction my client had paid earnest money as part of consideration.

My client **SRI.LEKKALA PURUSHOTTAM NAIDU** had paid earnest money as part of sale consideration to total land admeasuring 53.02 Gts.,situated Sy. No's., mentioned above for land located at Arutla village, and GP, Manchal Mandal, Ranga Reddy District., to One **SRI.MODDU SIKINDER REDDY.** If any person or persons having any claim or right or interest or whatsoever with regard to the Schedule Property, they may put forth their objections with valid documentary evidence within Seven Days from the date of this publication, failing which my clients will proceed with getting executed the Sale Deed either in their favour or their nominees. Any objections received consequent to and scheduled herein above will not be entertained.
Hence, this Public Notice

M.KRISHNA CHAITANYA, ADVOCATE
Flat No.301, Plot No.23, Vishnu Nest Apartments
VIP Hills Colony, Image Garden Road, Madhapur,
Cell: 8019907907